క్లుప్తంగా

నేత్రదానం

ఖమ్మం వైద్యవిభాగం: జిల్లాలో వివిధ ప్రాంతాలకు చెందిన సంధ్యారాణి, బొబ్బూరి రాజేష్‌కుమార్, నల్లా స్వరాజ్య లక్ష్మీ, మంత్రి ప్రగడ నర్సమ్మ, దార్న పుల్లయ్య, కట్ల ఉపేందర్, చావా కృష్ణ, పసుమర్తి స్మిత మృతి చెందగా వారి నేత్రాలను కుటుంబ సభ్యులు దానం చేశారు. సేకరించిన నేత్రాలను హైదరాబాద్ ఎల్.వి ప్రసాద్, వాసన్, అగర్వాల్ ఐబ్యాంక్‌లకు పంపినట్లు ఖమ్మం నేత్రనిధి కార్యదర్శి ఆర్. అనంత పద్మనాభం ఒక ప్రకటనలో తెలిపారు.

ఉత్సాహంగా 5కే రెడ్‌రన్

ఖమ్మం స్పోర్ట్స్: ఎన్ఎస్ఎస్, ఎయిడ్స్ నియంత్రణ మండలి ఆధ్వర్యాన నగరంలోని సర్దార్ పటేల్ స్టేడియం నుంచి మంగళవారం 5కే రెడ్‌రన్ నిర్వహించారు. ఈ రన్‌ను అదనపు జిల్లా వైద్యాధికారి ప్రవీణ జెండా ఊపి ప్రారంభించి మాట్లాడారు. హెచ్ఐవీ ఎయిడ్స్ నియంత్రణకు అందరూ కృషి చేయాలన్నారు. జిల్లా ఎన్ఎస్ఎస్ అధికారి ఎన్.శ్రీనివాసరావు, డీవైఎస్ఓ టి.సునీల్‌కుమార్‌రెడ్డితో పాటు డాక్టర్ మిల్టన్, సర్వేశ్వరావు, బి.కవిత, రాంకుమార్ స్వామి, ఎం.డీ.అక్బర్ అలీ పాల్గొన్నారు.

విద్యార్థులకు చేయూత

నేలకొండపల్లి: చేతన ఫౌండేషన్ ఆధ్వర్యంలో సింగారెడ్డిపాలెం పాఠశాల విద్యార్థులకు స్కూల్ బ్యాగ్, నోట్ పుస్తకాలు, స్టేషనరీ సామగ్రిని అందించారు. ఈ కార్యక్రమంలో ఫౌండేషన్ అధ్యక్షుడు అనిల్‌కుమార్, మండల విద్యాశాఖాధికారి బి.రాములు, ఫౌండేషన్ కార్యదర్శి రంగారావు, సీతారామయ్య, ముత్తినేని సురేష్, కృష్ణారావు, ప్రధానోపాధ్యాయులు హరి శ్రీనివాస్, ఉపాధ్యాయ సంఘాల ప్రతినిధులు టి.వెంగళరావు, పెద్ది జగన్నాథం, గురవయ్య, టి.రత్నకుమార్, లక్ష్మయ్య పాల్గొన్నారు.

'గృహలక్ష్మి' దరఖాస్తు గడువు పెంచాలి

కూసుమంచి: గృహలక్ష్మి పథకం దరఖాస్తుల స్వీకరణ గడువును ఈనెల 20 వరకు పెంచాలని గిరిజన సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి భూక్యా వీరభద్రం నాయక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం కూసుమంచిలో మీసేవ వద్ద దరఖాస్తు దారులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు.మండల కార్యదర్శి మూడ్ గన్యానాయక్, సైదులు, మీరా సాహెబ్, రఫీ, భాస్కర్ పాల్గొన్నారు.

తిరుమలాయపాలెం: గృహలక్ష్మి పథకం దరఖాస్తు తేదీని పెంచాలని సీపీఎం మండల కార్యదర్శి శ్రీను, సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ మండల కార్యదర్శి గొర్రెపాటి రమేష్ మంగళవారం వేర్వేరు ప్రకటనల్లో తెలిపారు.

కామేపల్లి(కారేపల్లి): గృహలక్ష్మి దరఖాస్తుల గడువు పొడిగించాలని, ఇళ్లు లేని నిరుపేదలకు షరతులు లేకుండా గృహలక్ష్మి పథకం కింద రూ.10లక్షలు మంజూరు చేయాలని సీపీఐ ఎంఎల్ ప్రజాపంథా ఖమ్మం డివిజన్ కార్యదర్శి ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. కామేపల్లిలో ఏర్పాటుచేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, సహాయ కార్యదర్శి ఎస్వీ రాకేష్, లక్ష్మి నరసింహ, భాస్కర్, ఎర్రయ్య పాల్గొన్నారు.

విద్యార్థికి ప్రోత్సాహకం..

నేలకొండపల్లి: మండలంలోని అప్పలనరసింహాపురం గ్రామానికి చెందిన పిల్లి రాజేష్ జేఈఈ మెయిన్స్‌లో ప్రతిభ చూపి కలకత్తాలో సీటు సాధించినందుకు యూనిట్ ఆఫ్ మాల ఆధ్వర్యంలో మంగళవారం సన్మానించి రూ.10 వేల ప్రోత్సాహకం అందించారు. ఈ కార్యక్రమంలో యూనిట్ ఆఫ్ మాల ప్రతినిధులు బీ.జీ క్లైమెంట్, చిలకబత్తిని కనకయ్య, కోటేశ్వరరావు, కందుల ఉపేందర్, లక్ష్మీనారాయణ, క్రీస్తుదాసు, వీరబాబు, ఆగస్టీన్, వీరబాబు, సలవాది వెంకటరత్నం, నోచిన లక్ష్మయ్య, శ్రీకాంత్, వినోద్ తదితరులు పాల్గొన్నారు.

ప్లేట్లు, గ్లాసుల పంపిణీ

తిరుమలాయపాలెం: మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులకు కందాల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్లేట్లు, గ్లాసులను మంగళవారం ఎమ్మెల్యే కందాళ కుమార్తె దీప్తి పంపిణీ చేశారు. అనంతరం పలు బాధిత కుటుంబాలకు ఆర్థిక సాయం అందించారు.

ఆర్థికసాయం

ఖమ్మం రూరల్/ ఖమ్మంసహకారనగర్ : ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి గ్రామానికి చెందిన అంగన్‌వాడీ సెంటర్ హెల్పర్ నగ్మ మంగళవారం మృతి చెందగా టీఎన్జీవోస్ ఆధ్వర్యంలో రూ.10 వేలను అందించారు. అంతకు ముందు ఆమె మృతదేహానికి పూలమాలలేసి నివాళులర్పించారు. నివాళులర్పించిన వారిలో టీఎన్జీవోస్ జిల్లా అధ్యక్షుడు అఫ్జల్‌హసన్, మహిళా విభాగం జిల్లా అధ్యక్షురాలు శాబాసు జ్యోతి, కార్యదర్శి స్వప్న, మెడికల్ ఫోరం అధ్యక్షుడు బుద్దా రామకృష్ణ, అంగన్‌వాడీ టీచర్ సంఘం జిల్లా అధ్యక్షురాలు జ్యోతి, విజయలక్ష్మి, లత, షకీరా, రమణ, రాజ్యలక్ష్మి, రేణుక, నాగేంద్ర, బేగం ఉన్నారు.

కారు, బైక్ ఢీ..

రఘునాథపాలెం: మండలంలోని మంచుకొండ వద్ద మంగళవారం ఖమ్మం ఇల్లెందు ప్రధాన రోడ్డులో కారు, బైక్ ఢీ కొన్నాయి. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఇల్లెందు వైపు నుంచి ఖమ్మం వస్తున్న కారు, ఇల్లెందు వైపు వెళ్తున్న బైక్ ఎదురుగా ఢీ కొన్నాయి. ఈ ప్రమాదంలో బైక్‌పై ఉన్న కామేపల్లి మండలం బర్లగూడెంకు చెందిన డి.కిశోర్ తీవ్రగాయాలపాలయ్యాడు. క్షతగాత్రున్ని 108లో ఆస్పత్రికి తరలించారు.

ప్రొటెక్షన్ లేనట్టే..!

ప్రమాదకరంగా డాబాలబజార్-వాసవీగార్డెన్స్ రోడ్డు

- మురుగుకాల్వ ప్రొటెక్షన్ వాల్ వెంట కుంగిన రోడ్డు, కల్వర్టు
- వాహనదారుల ఆందోళన



ప్రొటెక్షన్ వాల్ పక్కన కుంగిన రోడ్డు



అడుగుభాగం దెబ్బతిన్న ప్రొటెక్షన్ వాల్

ఖమ్మంగాంధీచౌక్: ఖమ్మం నగరంలోని త్రీటౌన్ డాబాల బజార్ నుంచి వాసవీ గార్డెన్స్ వైపునకు ఉన్న రహదారి ప్రమాదకరంగా ఉంది. ఈ రహదారికి ఒక వైపు పెద్ద మురుగుకాల్వ ఉంది. ఈ కాల్వ వెంట ప్రమాదాలు చోటు చేసుకోకుండా రక్షణ చర్యల్లో భాగంగా ప్రొటెక్షన్ వాల్‌ను నిర్మించారు. ప్రొటెక్షన్ వాల్‌కు రహదారికి మధ్య రహదారికుంగింది. ఈ రహదారి మధ్యలో పిల్లిచిన్ని కృష్ణ తోటకు వెళ్లే మలుపు వద్ద కూడా కల్వర్టు కుంగింది. ఓ వైపు రహదారి వెంట, మరో వైపు మార్గమధ్యంలో కల్వర్టు కుంగిపోయి ఉండటంతో ప్రజలు, వాహనదారులు ఆందోళన చెందుతున్నారు.

వాల్ అడుగున దెబ్బతినడంతోనే..

మురుగుకాల్వ వెంట ఉన్న ప్రొటెక్షన్ వాల్ అడుగు భాగం దెబ్బతినడంతోనే రహదారికి ప్రొటెక్షన్ వాల్‌కు మధ్య రహదారి కుంగింది. నగరంలోని ఖిల్లా ప్రాంతం నుంచి వరద నీరు కమాన్ బజార్, మధ్య గేటు, సుందర్ టాకీస్, బంగారం దుకాణాలు, డాబాల బజార్ గుండా వెంకటలక్ష్మీ టాకీస్‌ను ఆనుకొని ఈ రహదారి వెంట మురుగు కాల్వ నిర్మించారు. ఈ మురుగు కాల్వ నీరు మోతీనగర్ మీదుగా మున్నేరు వాగులోకి చేరుతుంది. 50 ఏళ్ల క్రితం నిర్మించిన ఈ కాల్వ పలుచోట్ల దెబ్బతింది. డాబాల బజార్ వరకు ఈ కాల్వ ఇళ్ల మధ్య ఉండగా, వెంకటలక్ష్మీ టాకీస్ వద్ద మాత్రం వాసవీ గార్డెన్స్ వైపు ఉన్న రహదారి పక్కగా ఉంది. కాల్వ వెంట ప్రొటెక్షన్ వాల్ దెబ్బతినటంతో సమస్య తలెత్తింది. వాల్ అడుగుభాగం దాదాపు ఒక అడుగు మేరకు దెబ్బతినడంతో రహదారికి వాల్‌కు మధ్య ఉన్న భాగం కుంగింది. డాబాల బజార్ నుంచి వాసవీ గార్డెన్స్‌కు మూలమలుపు వద్ద గోడ లేకపోవటం మరింత ప్రమాదకరంగా ఉంది.

కాలనీల వాసుల్లో ఆందోళన..

ఏ సమయంలో ఈ రహదారి వెంట ప్రమాదం జరుగుతుందోనే సదరు కాలనీల వాసులు ఆందోళన చెందుతున్నారు. వాసవీ గార్డెన్స్‌లో పగలు, రాత్రి సమయాల్లో శుభకార్యాలు జరుగుతుంటాయి. ఈ గార్డెన్స్‌కు వెళ్లాలంటే ఈ మార్గంలోనే వెళ్లాలి. ఇక ఈ ప్రాంతంలో సుమారు 10 దాల్ మిల్లులు, ఒక రైస్ మిల్లు కూడా ఉంది. దీంతో ఈ మిల్లులకు లారీలు, వాహనాలు తిరుగుతూనే ఉంటాయి. లోడ్ లారీలు వెళితే ఎప్పుడు ప్రమాదం జరుగుతుందోనని పరిసర ప్రాంతాల వారు ఆందోళన చెందుతున్నారు. మురుగు కాల్వలో పేరుకుపోయిన సిల్ట్‌ను తొలగించి, ప్రొటెక్షన్ వాల్‌ను పకడ్బందీగా నిర్మించాలని, రహదారి మధ్యలో ఉన్న దెబ్బతిన్న కల్వర్టును నిర్మించాలని ఈ ప్రాంత ప్రజలు కోరుతున్నారు.

రహదారిని అభివృద్ధి చేయాలి



డాబాలబజార్ నుంచి వాసవీ గార్డెన్స్ మోతీనగర్, పిల్లిచిన్ని కృష్ణారావు తోట ప్రాంతాలకు వెంకటలక్ష్మీ టాకీస్ పక్కగా ఉన్న రహదారిని అభివృద్ధి చేయాలి. మురుగు కాలవలో ఉన్న సిల్ట్‌ను తొలగించి ప్రొటెక్షన్ వాల్‌ను నిర్మించాలి. ప్రస్తుతం ఉన్న రోడ్డును ప్రొటెక్షన్ వాల్ వరకు పకడ్బందీగా నిర్మించాలి.

– తూములూరి లక్ష్మీనర్సింహారావు, డాబాలబజార్, ఖమ్మం

రాత్రి వేళ మరింత భయం..



రాత్రి వేళల్లో వాసవీ గార్డెన్స్‌కు వెళ్లాలంటే ఇబ్బందిగా ఉంటుంది. రహదారి కుంగిపోయి ప్రమాదకరంగా ఉంది. ఎదురుగా వచ్చే వాహనాలను తపించే క్రమంలో మురుగు కాలువలో పడే ఆస్కారం ఉంది. ప్రొటెక్షన్ వాల్ సక్రమంగా లేదు. పలుచోట్ల ప్రొటెక్షన్ వాల్ వెంట రహదారి కుంగి ఉంది. ప్రభుత్వం వెంటనే ప్రమాదకరంగా ఉన్న రహదారిని అభివృద్ధి చేయాలి.

– పల్లా లింగయ్య, త్రీటౌన్, ఖమ్మం

అభివృద్ధి చూసి ఆశీర్వదించండి

- రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్
- నగరంలోని పలు డివిజన్లలో అభివృద్ధి పనుల ప్రారంభం



సెంట్రల్ లైటింగ్‌ను ప్రారంభిస్తున్న మంత్రి పువ్వాడ అజయ్, పక్కన ప్రజాప్రతినిధులు



మంత్రికి మొక్క అందజేస్తున్న ఏసీపీ సారంగపాణి

ఖమ్మంమయూరిసెంటర్: ఎన్నికలు జరిగే ప్రతీసారి విద్యావంతులు ఓట్లు వేసేందుకు ముందుకు రావడంలేదని.. అలాకాకుండా ఓట్లు వేస్తేనే అభివృద్ధి చేసే తనలాంటి నాయకులు భారీ మెజార్టీతో గెలిచేందుకు అవకాశం ఉంటుందని రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్ తెలిపారు. నగరంలోని 17, 39, 53వ డివిజన్లలో రూ.90 లక్షల చొప్పున వ్యయంతో నిర్మించిన సీసీ డ్రెయిన్లు, రోడ్లు, కేఎంసీ వద్ద రూ.1.05 కోట్లతో నిర్మించిన సీసీ రోడ్డు, డ్రెయిన్లే కాక సెంట్రల్ లైటింగ్‌ను మంత్రి మంగళవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా 53వ డివిజన్‌లో కార్పొరేటర్ పగడాల శ్రీవిద్య నాగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో మంత్రి మాట్లాడుతూ ఖమ్మంలో మొదటి నుండి నీతివంతమైన రాజకీయాలు ఉంటాయని, అందుకే ఇక్కడ పనిచేసిన ప్రతీ ఎమ్మెల్యే ఖమ్మం అభివృద్ధికి నిజాయితీగా పని చేశారన్నారు. గతంతో పోలిస్తే ఖమ్మం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధించిందని తెలిపారు. ఈ నాలుగేళ్లల్లో చేసిన అభివృద్ధితో సంతృప్తి పొందానని, వచ్చే ఎన్నికల్లో తనపై పోటీ చేసే వారు చేసేందుకు విమర్శలు లేవన్నారు. మేయర్ పునుకొల్లు నీరజ, సుడా, మార్కెట్ చైర్మన్లు విజయ్‌కుమార్, దోరేపల్లి శ్వేత, కార్పొరేటర్లు ధనల రాధ, మాడురి ప్రసాద్, బుర్రి వెంకట్ కుమార్, రాపర్తి శరత్, బుడిగెం శ్రీను, బీఆర్ఎస్ నగర అధ్యక్షుడు పగడాల నాగరాజుతో పాటు గుండాల కృష్ణ, బత్తుల మురళి, రంగారావు, ధనాల శ్రీకాంత్, పాలడుగు పాపారావు, కన్నం ప్రసన్నకృష్ణ, వడ్డేల్లి లెనిన్ చౌదరి, మదురి సైదారావు, ఆరెంపుల వీరభద్రం తదితరులు ఉన్నారు. కాగా, మంత్రి కాన్వాయ్‌లోని వాహనం డ్రైవర్ ఇంటూరి రమేష్ తండ్రి వెంకటేశ్వర్లు మృతి చెందగా ఆయన మృతదేహం వద్ద పువ్వాడ అజయ్ నివాళులర్పించారు.

ఖమ్మంవ్యవసాయం: వ్యవసాయ మార్కెట్లలో పనిచేస్తున్న తమను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని ఖమ్మం వ్యవసాయ మార్కెట్ కమిటీ దడవాయి సంఘం ప్రతినిధులు కోరారు. ఈమేరకు రాష్ట్ర రవాణా శాఖ మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. అనంతరం మార్కెట్ చైర్‌పర్సన్ దోరేపల్లి శ్వేత ద్వారా సమస్యలను వివరించారు. సంఘం అధ్యక్ష, కార్యదర్శులు మోటి కుమార్, దూపా కోటేశ్వరరావుతో పాటు చిందం సైదులు, మందా అనంతరాములు, కోలా మురళి, శీతల సైదులు, ఆకునూరి రమణారావు తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మంక్రైం/ఖమ్మం మామిళ్లగూడెం: ఖమ్మం ట్రాఫిక్ ఏసీపీగా ఇటీవల బాధ్యతలు స్వీకరించిన సాదుల సారంగపాణి మంగళవారం మంత్రి పువ్వాడ అజయ్‌కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు. అలాగే, మున్నేరుకు రెండువైపులా కాంక్రీట్‌వాల్ నిర్మాణానికి నిధులు మంజూరు చేయించడంపై మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కొరిపల్లి శ్రీనివాస్, నాయకులు శ్రీను, కిరణ్, కోటేశ్వరరావు, వీరస్వామి, నరేష్, బంకా వెంకన్న, నాగేశ్వరరావు, నండ్రు వెంకన్న, సతీష్ తదితరులు మంత్రిని సన్మానించారు. అలాగే, వచ్చే ఎన్నికల్లో ఉమ్మడి జిల్లా నుంచి కనీసం రెండు స్థానాల్లో బీసీలు పోటీ చేసేందుకు అవకాశం కల్పించాలని జాతీయ బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షుడు నారాయణవరపు శ్రీనివాస్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మోడేపల్లి కృష్ణమాచారి తదితరులు మంత్రి పువ్వాడకు వినతిపత్రం అందజేశారు.

బాలలు అప్రమత్తంగా ఉండాలి



మాట్లాడుతున్న చైర్‌పర్సన్ భారత రాణి

ఖమ్మంరూరల్: బాలబాలికలు తమ చుట్టూ జరుగుతున్న విషయాలపై అప్రమత్తంగా ఉండాలని చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్‌పర్సన్ భారతరాణి సూచించారు. స్కోప్ ఆర్డీ చైల్డ్ లైన్ 1098, మై ఛాయిస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఎం.వెంకటాయపాలెం ఉన్నత పాఠశాలలో అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. ప్రస్తుత పరిస్థితుల్లో బాలల అక్రమ రవాణా, బాల్య వివాహాలు, లైంగికదాడులు పెరిగిపోయాయని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రభుత్వం అందజేస్తున్న సౌకర్యాలను సద్వినియోగం చేసుకుని మంచి మార్కులు సాధించాలన్నారు. ఈ సమావేశంలో చైల్డ్‌లైన్ జిల్లా కో ఆర్డినేటర్ శ్రీనివాస్, యాంటి హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ బాధ్యులు నర్సింహారావు, కైలాస్ అభ్యర్థి, ఏబడీ కౌన్సిలర్ రాజేష్, హెచ్ఎం మహబూబ్ ఆలీ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలి

ఖమ్మంరూరల్: మండలంలోని వెంకటగిరిలో అర్హులైన పేదలకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని కోరుతూ మంగళవారం సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో తహసీల్దార్ పీవీ.రామకృష్ణకు మంగళవారం వినతిపత్రం అందజేశారు. పార్టీ మండల కార్యదర్శి నండ్ర ప్రసాద్ మాట్లాడగా నాయకులు దగ్గుపాటి. వైకుంఠం, గోగుల. శ్రీనివాసరావు, నాగటి రాంబాబు, మేనాల మల్లిఖార్జున్, కృష్ణ పాల్గొన్నారు.

కేసీఆర్ చిత్రపటానికి పాలాభిషేకం

ఖమ్మంమయూరిసెంటర్: బీసీ కులవృత్తిదారులు 300 మందికి బీసీ బంధు చెక్కులను పంపిణీ చేయడంపై హర్షం వ్యక్తం చేస్తూ మంగళవారం బీసీలు, ఎంబీసీల ఆధ్వర్యంలో సీఎం కేసీఆర్ చిత్రపటానికి మంగళవారం పాలాభిషేకం చేశారు. బీఆర్ఎస్ ఖమ్మం నగర ప్రచార కార్యదర్శి షేక్ షకీనా మాట్లాడుతూ..బీసీలను ఆదుకున్న వ్యక్తి సీఎం కేసీఆర్ అని మంత్రి పువ్వాడ నేతృత్వంలో నగరంలోని అన్ని వర్గాల ప్రజలకు లబ్ధి చేకూరుతోందన్నారు.

నిరుద్యోగ భృతి అమలు చేయాలి

ఖమ్మం మామిళ్లగూడెం: నిరుద్యోగభృతి వెంటనే అమలు చేయాలని కోరుతూ బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రుద్రప్రదీప్ మంగళవారం కలెక్టర్ వీపీ.గౌతమ్‌కు వినతిపత్రం అందజేశారు. వినతిపత్రం అందించిన వారిలో జిల్లా ఉపాధ్యక్షుడు చంద్రశేఖర్, దుద్దుకూరి కార్తీక్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంతు ఉపేందర్‌గౌడ్ పాల్గొన్నారు.

ఉచిత వైద్యసేవలు

ఖమ్మం మామిళ్లగూడెం: రెడ్‌క్రాస్ సొసైటీ ద్వారా సంచార ఉచిత వైద్యసేవలు అందజేస్తున్నట్లు సొసైటీ చైర్మన్ డాక్టర్ వెలిగేటి చంద్రమోహన్, వైస్ చైర్మన్ ఆర్.రవీందర్‌రావు అన్నారు. మంగళవారం ఖమ్మంలో ఉచిత వైద్య సేవలను ప్రారంభించారు. సంస్థ సభ్యులు జెల్లా వెంకటేశ్వర్లు, ఉప్పలయ్య, ఎండీ.గౌస్, తాత రాఘవయ్య, సాయికుమార్, సాదినేని జనార్దన్, సత్యనారాయణరెడ్డి, ఉపేందర్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీహరి, గౌశాబి పాల్గొన్నారు.

జహీరుద్దీన్ అలీఖాన్‌కు నివాళి



నివాళులర్పిస్తున్న దృశ్యం

ఖమ్మంమయూరిసెంటర్: సియాసత్ పత్రిక మేనేజింగ్ ఎడిటర్ జహీరుద్దీన్ అలీఖాన్ మృతిపై పలువురు సంతాపం ప్రకటించారు. ఈ సందర్భంగా ఖమ్మంలోని తెలంగాణ అమరవీరుల స్థూపం వద్ద మంగళవారం ఆయన చిత్రపటానికి నివాళులర్పించి మాట్లాడారు. పీడిత ప్రజలు, పౌర హక్కులు, ప్రజాస్వామ్య తెలంగాణ కోసం నిరంతరం పోరాడారని గుర్తు చేశారు. ఈ కార్యక్రమానికి దేవిరెడ్డి విజయ్ అధ్యక్షత వహించగా డాక్టర్ ఎం.ఎఫ్ గోపీనాథ్, ప్రసేన్, గుంతేటి వీరభద్రం, డాక్టర్ కే.వీ.కృష్ణారావు, ఖదీర్, చిత్ర రవి, ప్రభాకరాచారి, అబ్దుల్ రెహమాన్, జావీద్, షేక్ నజీమా, పేల్లూరి విజయ్‌కుమార్, ఖాసిం, జమాలుద్దీన్, తేల్లూరి వెంకట్, శ్రీను, పాగి వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమబోర్డు ఏర్పాటుచేయాలి



వినతిపత్రం అందజేస్తున్న నాయకులు

ఖమ్మంక్రైం: రవాణా రంగంలో పనిచేస్తున్న కార్మికులకు సంక్షేమబోర్డ్ ఏర్పాటు చేయాలని ఆల్ ఇండియా రోడ్ ట్రాన్స్‌పోర్ట్ వర్కర్స్ ఫెడరేషన్ (ఏఐఆర్‌టీడబ్ల్యూఎఫ్- సీఐటీయూ) జిల్లా కార్యదర్శి జిల్లా ఉపేందర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. రవాణారంగంలో ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మంగళవారం రవాణాశాఖ అధికారి తోట కిషన్‌రావుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు వై.విక్రమ్, జిల్లా ఉపేందర్ మాట్లాడుతూ... నూతన మోటార్ వాహన చట్టం -2019 కార్మికులకు తీవ్ర నష్టం చేసేవిధంగా ఉందని, కేంద్ర ప్రభుత్వం చట్టాన్ని ఉపసంహరించే వరకు కార్మికులు పెద్ద ఎత్తున పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సంఘం జిల్లా ఉపాధ్యక్షులు రాందాస్, నాయకులు రవీందర్, నరసయ్య, నాగేశ్వరరావు, అక్బర్ పాల్గొన్నారు.

భరతనాట్యంలో విద్యార్థిని ప్రతిభ



విద్యార్థిని అభినందిస్తున్న డైరెక్టర్ నాగేంద్రకుమార్ తదితరులు

ఖమ్మం సహకారనగర్: అభినయ నృత్యభారతి నాట్యమండలి నిర్వహించిన అంతర్రాష్ట్ర భరత నాట్యం పోటీల్లో తమ విద్యార్థి జాతీయస్థాయి నర్తనబాల-2023 అవార్డు అందుకున్నట్లు వీడీవోస్ కాలనీలోని రెజొనెన్స్ పాఠశాల డైరెక్టర్లు ఆర్వి నాగేంద్రకుమార్, నీలిమ, కె.శ్రీధర్‌రావు లు తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థిని కె.నయోనికను మంగళవారం అభినందించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్స్ మొగల్ అన్వర్ బేగ్, టి.గోపాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

చప్టాకు మరమ్మతులు



సాక్షి ఎఫెక్ట్..

నేలకొండపల్లి: చెరువుమాధారం-మంగాపురంతండా గ్రామాల మధ్య ఉన్న అలుగుకు మంగళవారం మరమ్మతులు చేపట్టారు. మంగళవారం సాక్షిలో ప్రచురితమైన 'చప్టాపై పోయేదెట్లా?' అనే కథనానికి స్పందించి పెద్ద బండరాళ్లను తొలిగించి, చదును చేయించారు. ఈ పనులను సర్పంచ్ ఈవూరి సుజాత, సొసైటీ మాజీ చైర్మన్ శ్రీనివాసరెడ్డిల పర్యవేక్షణలో నిర్వహించారు.

పీఆర్సీ కమిటీని నియమించాలి

కూసుమంచి: పీఆర్సీ గడువు ముగిసినందున వెంటనే పీఆర్సీ కమిటీని నియమించాలని, జూలై నుంచి ఇంటీరియం రిలీఫ్‌ను ప్రకటించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. మంగళవారం జీళ్లచెరువులో నాయకులు మాట్లాడుతూ.. ఈనెల 12న ఖమ్మంలో, సెప్టెంబర్ 1న హైద్రాబాద్‌లో జరిగే ఆందోళన కార్యక్రమాలను విజయవంతం చేయాలని కోరారు. నర్సయ్య, మల్లయ్య, రవికిరణ్, రాంకోటి, సుభాషిణి, రాధికారాణి, స్వరూప, పుల్లయ్య పాల్గొన్నారు.

జనసేన అధ్యక్షురాలిగా విజయకుమారి

ఖమ్మం మామిళ్లగూడెం: జనసేన వీరమహిళ విభాగం నగర అధ్యక్షురాలిగా జెట్టి విజయకుమారి నియమితులయ్యారు. ఈ మేరకు ఖమ్మం అసెంబ్లీ ఇన్‌చార్జ్ మిరియాల రామకృష్ణ మంగళవారం ఉత్తర్వులు జారీచేశారు.

'మిషన్ ఇంద్రధనుష్'తో వ్యాధుల నుంచి రక్షణ



వ్యాక్సినేషన్‌ను పరిశీలిస్తున్న రమణ

ఖమ్మం వైద్యవిభాగం: జిల్లాలో జరుగుతున్న మిషన్ ఇంద్ర ధనుష్ కార్యక్రమాన్ని వినియోగించుకోవాలని జిల్లా వ్యాక్సిన్ మేనేజర్ సీహెచ్ రమణ పేర్కొన్నారు. నగరంలోని ద్వారకానగర్, బ్యాంక్ కాలనీ, కవిరాజ్‌నగర్, టేకులపల్లిలో నిర్వహిస్తున్న కార్యక్రమాన్ని ఆయన మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నూరు శాతం టీకాలు నిర్వహించేందుకు లక్ష్యంగా పెట్టుకున్నట్లు తెలిపారు. ఈ 12 వరకు ఈ కార్యక్రమంలో 12 రకాల ప్రాణాంతక వ్యాధుల నుంచి రక్షణ కల్పించేందుకు 11 రకాల వ్యాక్సిన్‌లు ఇస్తున్నామన్నారు. ప్రజలు సమీపంలోని ఆశాలు, అంగన్వాడీలు, ఏఎన్ఎంలను సంప్రదించాలని సూచించారు. ఏఎన్ఎంలు చంద్రమణి, గోపమ్మ, సావిత్రి, నస్రీన్ తదితరులు పాల్గొన్నారు.

ట్రైకోడర్మాను అందుబాటులో ఉంచాలి



మాట్లాడుతున్న నాయకులు

ఖమ్మం సహకారనగర్: పంటల్లో ఎండు తెగులు నివారణకు ఉపయోగించే ట్రైకోడెర్మా సేంద్రియ ఎరువును రైతులకు అందుబాటులో ఉంచాలని కిసాన్ కాంగ్రెస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలాజీనాయక్, జిల్లా అధ్యక్షుడు మొక్క శేఖర్‌గౌడ్ డిమాండ్ చేశారు. నగరంలోని కాంగ్రెస్ కార్యాలయంలో మంగళవారం వారు మాట్లాడుతూ బీఆర్ఎస్ ప్రభుత్వం రైతుల పట్ల చిన్నచూపు చూస్తోందని ఆరోపించారు. కనీసం పురుగు మందులను కూడా అందుబాటులో ఉంచకపోవడంతో రైతులపై పాలకులకు ఉన్న చిత్తశుద్ధి అర్థమవుతోందని పేర్కొన్నారు. కాగా, కాంగ్రెస్ అధికారంలోకి రాగానే రూ.2 లక్షల రుణమాఫీ చేయడమే కాక రైతులకు ఎరువులు, విత్తనాలు సబ్సిడీపై అందిస్తామని తెలిపారు. నాయకులు కొట్టేముక్కల నాగేశ్వరరావు, పగిళ్ల కృష్ణ, ఉపేందర్, ప్రణీత్‌యాదవ్ తదితరులు పాల్గొన్నారు


హోంగార్డ్ ఆర్ఐను కలిసిన సభ్యులు

ఖమ్మంక్రైం: ఇటీవల జరిగిన బదిలీలో మహబూబాబాద్ నుంచి ఖమ్మం కమిషనరేట్‌లో హోంగార్డ్ ఆర్ఐగా బదిలీపై వచ్చిన సురేష్‌ను మంగళవారం ఖమ్మం జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం సభ్యులు కలిశారు. ఖమ్మం జిల్లా హోంగార్డ్ ఆఫీసర్స్ సంక్షేమ సంఘం అధ్యక్షుడు మహమ్మద్ రఫీ, ఉపాధ్యక్షుడు బంకా శీను, కొల్లు విజయ్, నీరజ, టౌన్ ప్రెసిడెంట్ ఖాదర్, వెంకన్న, రమేష్, మల్లికార్జున్ , షరీఫ్ పాల్గొన్నారు.

ఆరోపణలు నిరూపించాలి

ఖమ్మంమయూరిసెంటర్: తనపై చేసిన ఆరోపణలను నిరూపించాలని కార్పొరేటర్ దొడ్డ నగేష్‌కు బీఆర్‌టీయు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, టీపీటీయు జిల్లా అధ్యక్షుడు పాల్వంచ కృష్ణ అన్నారు. మంగళవారం నగరంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన బీఆర్‌టీయూ సమావేశంలో ఆయన మాట్లాడుతూ... ఐఎన్‌టీయూసీ సమావేశంలో తనపై చేసిన ఆరోపణలను నిరూపిస్తే తన పదవులకు రాజీనామ చేస్తానని, లేకుంటే కార్పొరేటర్ పదవికి రాజీనామ చేయాలని డిమాండ్ చేశారు. నాయకులు ఉమామహేశ్వరరావు, సెల్వరాజ్, దుర్గాప్రసాద్, జానీమియా, ఆంజనేయులు, సలీం, లక్ష్మీనారాయణ తదితరులు పాల్గొన్నారు.

పొంగులేటికి మైనార్టీల సన్మానం



శ్రీనివాసరెడ్డితో మైనార్టీ నాయకులు

ఖమ్మంమయూరిసెంటర్: కాంగ్రెస్ ప్రచార కమిటీ కోచైర్మన్‌గా నియమితులైన పొంగులేటి శ్రీనివాసరెడ్డిని మంగళవారం కాంగ్రెస్ నాయకుడు మియాభాయ్ ఆధ్వర్యాన సన్మానించారు. ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమంలో నాయకులు యాకూబ్, నసీముద్దీన్, యూసుఫ్ ఖురేషి, గఫూర్, హైదర్ అలీ, మహ్మద్ అలీ, సర్వర్, సాద్, ఇర్ఫాన్, అఫ్జలుద్దీన్, అజీజ్, అమ్జద్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాద బాధితులకు ఆర్థికసాయం

ఇటీవల కోదాడలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఖమ్మంలో చికిత్స పొందుతున్న 41వ డివిజన్‌కు చెందిన నయీం, మన్సూర్ అలీని పొంగులేటి శ్రీనివాసరెడ్డి మంగళవారం పరామర్శించారు. వీరికి రూ.50 వేల చొప్పున ఆర్థికసాయం అందజేశారు.

100 పడకల ఆస్పత్రిగా అప్‌గ్రేడ్



తిరుమలాయపాలెం ఆస్పత్రి భవనం

తిరుమలాయపాలెం: తిరుమలాయపాలెం ప్రభుత్వ ఆస్పత్రిని 100 పడకలకు అప్‌గ్రేడ్ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం మంగళవారం ఉత్తర్వులు జారీ చేసింది. ఆస్పత్రి సామర్థ్యాన్ని 100 పడకలకు పెంచాలని స్థానిక ఎమ్మెల్యే ఉపేందర్‌రెడ్డి ఈనెల 6న సీఎం కేసీఆర్, వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావును కోరారు. సానుకూలంగా స్పందించి ఆస్పత్రిని అప్‌గ్రేడ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. ఈ మేరకు కేసీఆర్‌తో పాటు హరీశ్‌రావుకు ఎమ్మెల్యే కందాల కృతజ్ఞతలు తెలిపారు.